**Section – I**

**విభాగం – I**

**Note :** This section consists of **two** essay type questions of **twenty (20)** marks each, to be answered in about **five hundred (500)** words each. **(2 × 20 = 40 Marks)**

**సూచన :** ఈ విభాగంలో రెండు ప్రశ్నలుంటాయి. ఒక్కొక్క దానికి **20** మార్కులు. ప్రతి ప్రశ్నకు సమారు **500** పదాలలో వ్యాసరూప సమాధానాలు రాయాలి. **(2 × 20 = 40 మార్కులు)**

1. పరిశోధనాంశం ఎంపిక - పరిశోధనా విధానం.

**లేదా**

జానపద సాహిత్యంలో స్త్రీల పాటలకు గల ప్రత్యేకత.

**లేదా**

తెలుగు కథానిక - ఆవిర్భావ వికాసాలు.

2. ద్రావిడ భాషల్లో తెలుగు స్థానం.

**లేదా**

ప్రబంధ సాహిత్యంలో ప్రతిబింబించిన సాంఘిక సాంస్కృతిక విశేషాలు.

**లేదా**

కావ్య ప్రయోజనాలు

## Section – II
## విభాగం – II

**Note :** This section contains **three (3)** questions from each of the electives/specializations. The candidate has to choose only one elective/specialization and answer all the three questions contained therein. Each question carries **fifteen (15)** marks and is to be answered in about **three hundred (300)** words. **(3 × 15 = 45 Marks)**

**సూచన :** ఈ విభాగంలో **ఐదు (5)** ఐచ్ఛికాంశాలుంటాయి. ఒక్క ఐచ్ఛికాంశాన్ని మాత్రమే ఎన్నుకోవాలి. అందులో వున్న **మూడు (3)** ప్రశ్నలకూ సమాధానాలు రాయాలి. ప్రతి ప్రశ్నకు **పదిహేను (15)** మార్కులు. సమాధానం సుమారు **మూడు వందల (300)** పదాలలో ఉండాలి.

**(3 × 15 = 45 మార్కులు)**

### ఐచ్ఛికాంశం – I
### మాండలిక భాషలు

3. తెలుగులోని విభిన్న మాండలికాల మధ్య భేదాలు ఏర్పడడానికి గల ప్రధాన కారణాలు.
4. వ్యావహారిక భాషకు, ప్రామాణిక భాషకు గల ప్రధాన భేద సాదృశ్యాలు.
5. తెలుగు మాండలికాలపై పర భాషల ప్రభావం.

**లేదా**

### ఐచ్ఛికాంశం – II
### తెలుగు నవల

3. తెలుగులో మనో వైజ్ఞానిక నవలల ప్రాధాన్యం.
4. తెలుగు నవలల అభ్యుదయ తత్వం.
5. తెలుగు నవలలు - మహిళా చైతన్యం

**లేదా**

**ఐచ్ఛికాంశం – III**

**ఆధునిక తెలుగు నాటకం**

3. ఆధునిక తెలుగు నాటకావిర్భావం - పాశ్చాత్య ప్రభావం.

4. ఆధునిక తెలుగు నాటకాల్లో 'కన్యాశుల్కం' ప్రత్యేకత.

5. సాంఘిక సంస్కరణలో కందుకూరి వీరేశలింగం ప్రహసనాల పాత్ర.

**లేదా**

**ఐచ్ఛికాంశం – IV**

**మహాభారత భాగవతాల ప్రత్యేక అధ్యయనం**

3. తిక్కన భారతంలో హరిహరనాథ తత్వం.

4. ఎఱ్ఱన సూక్తి వైచిత్రి.

5. పోతన కవితా మాధుర్యం.

**లేదా**

**ఐచ్ఛికాంశం – V**

**జానపద సమాజ అధ్యయనం**

3. జానపద గేయాల్లో ప్రతిబింబించిన సాంఘిక సాంస్కృతిక విశేషాలు.

4. జానపద విజ్ఞాన పరిరక్షణ, పరిపోషణ.

5. జానపద సాహిత్యం - మానవతా విలువలు.

## Section – III
## విభాగం – III

**Note :** This section contains **nine (9)** questions of **ten (10)** marks each, each to be answered in about **fifty (50)** words. **(9 × 10 = 90 Marks)**

**సూచన :** ఈ విభాగంలో **తొమ్మిది (9)** ప్రశ్నలు ఉంటాయి. అన్ని ప్రశ్నలకూ సమాధానాలు రాయాలి. ప్రతి సమాధానం సుమారు **యాభై (50)** పదాలలో ఉండాలి. ప్రతి ప్రశ్నకు పది **(10)** మార్కులు. **(9 × 10 = 90 మార్కులు)**

6. ద్రావిడ భాషల ప్రత్యేక లక్షణాలు.

7. ఆధునిక భాష - ప్రామాణీకరణం - సాధక బాధకాలు.

8. ప్రబంధ సాహిత్య ఆవిర్భావ వికాసాలు.

9. ఆధునిక తెలుగు కవిత్వం - జాతీయోద్యమ ప్రభావం.

10. వాల్మీకి రామాయణంలో సమకాలీన సమాజ చిత్రణ.

11. తెలుగు జానపద సాహిత్యంలో కర్షక గేయ విశ్లేషణ.

12. ‘ఏకోరస: కరుణ ఏవ’ అన్న భవభూతి వాక్య విశదీకరణ.

13. విజయనగర సామ్రాజ్యంలో విలసిల్లిన సంస్కృతీ సంప్రదాయాలు.

14. శతక లక్షణాలు - వేమన శతక ప్రాముఖ్యం.

## Section – IV
## విభాగం – IV

**Note :** This section contains **five (5)** questions of **five** marks **(5)** each based on the following passage. Each question should be answered in about **thirty (30)** words.

**(5 × 5 = 25 Marks)**

**సూచన :** ఈ విభాగంలోని పద్యం క్రింద ఐదు **(5)** ప్రశ్నలుంటాయి. ప్రతి ప్రశ్నకు ఐదు **(5)** మార్కులు. సుమారు ముప్పై **(30)** పదాలలో సమాధానాలు రాయండి.

**(5 × 5 = 25 మార్కులు)**

విద్యనిగూఢ గుప్తమగు విత్తము, రూపము పూరుషాళికిన్
విద్యయశస్సు భోగకరి, విద్యగురుండు, విదేశ బంధుడున్
విద్య విశిష్ట దైవతము విద్యకు సాటి ధనంబు లేదిలన్
విద్య నృపాల పూజితము విద్య నెఱుంగని వాడు మర్త్యుడే !

15. పై పద్యాన్ని గణ విభజన చేసి, యతి ప్రాసలను గుర్తించండి.

16. కవిని పేర్కొని, కవితా తత్వాన్ని వ్యక్తీకరించండి.

17. విద్య ప్రయోజనాలను తెలపండి.

18. 'విద్య నెఱుగనివాడు మర్త్యుడు కాడు' - విశ్లేషించండి.

19. భోగకరి, దైవతము, పూజితము - వీటి మధ్యగల సంబంధాన్ని వివరించండి.